సొంత గూటికి అంజనీకుమార్

- వేములవాడ ఇన్‌చార్జి చల్మెడ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిక

అంజనీకుమార్‌ను పార్టీలోకి ఆహ్వానిస్తున్న చల్మెడ లక్ష్మీనర్సింహారావు

వేములవాడ రూరల్, జనవరి 28: నూకలమర్రి గ్రామానికి చెందిన మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్, సీనియర్ నాయకులు దొంతుల అంజనీకుమార్ తిరిగి సొంత పార్టీ బీఆర్ఎస్‌లో చేరారు. నాలుగు రోజులక్రితం కాంగ్రెస్‌లో చేరిన ఆయన, తిరిగి మళ్లీ వేములవాడ నియోజక వర్గం ఇన్‌చార్జి చల్మెడ లక్ష్మీనర సింహారావు సమక్షంలో మంగళ వారం పార్టీ కండువా కప్పుకు న్నారు. ఈ సందర్భంగా అంజ నీకుమార్ మాట్లాడుతూ తాను పార్టీలో చేరిన నాలుగు రోజులకే కాంగ్రెస్ పరిస్థితి అర్థమైందని, ఆ పార్టీలో ఉండలేమన్నారు. రాబోయే రోజుల్లో ఈ ప్రాంత అభివృద్ధి బీఆర్ఎస్‌తోనే సాధ్యమని నమ్మి పార్టీలోకి చేరినట్లు చెప్పారు.

విత్తనోత్పత్తిపై దృష్టిపెట్టాలి

రామన్నపేటలో అవగాహన కల్పిస్తున్న శాస్త్రవేత్తలు

కోనరావుపేట, జనవరి 28: రైతులు విత్తనోత్పత్తిపై దృష్టిసారించాలని శాస్త్ర వేత్తలు సూచించారు. రామన్నపేట గ్రామంలో కంది విత్తనోత్పత్తిపై రైతులకు అవగాహన కల్పించారు. యాజమాన్య పద్ధతులు పాటించినప్పుడే అధిక దిగుబడులు సాధించవచ్చని సూచించారు. ఇక్కడ వ్యవసాయ పరిశోధన శాస్త్ర వేత్త శ్రీదేవి, ఏరువాక కేంద్రం కోఆర్డినేటర్ విజయ్, ఉద్యాన శాఖ అధి కారి లోకేష్, శాస్త్రవే త్తలు సరిత, పల్లవి, అయిల్ ఫామ్ ఫీల్డ్ ఆఫీసర్ రిషింద్ర ఉన్నారు.

PUBLIC NOTICE

General public are hereby informed that my client **M/S Shriram Finance Ltd, Siricilla Branch, Dist. Rajanna Siricilla** agreed to accord Loan to MOHAMMAD RAFIK, S/o. HUSSEN, Aged 39 Yrs, Occ: BUSINESS, R/o. H.No. 10-303/A, Kishandaspet,Yellareddypet mandal, Rajanna Sircilla Dist, (Borrower / Property holder) mortgage of the schedule referred property. The above prospective loanee agreed to create first charge against schedule property mentioned below in favor of my client company. If any person having any title, claim, or objection of whatsoever nature may put forth their claims before me within **(7) days** of this notice. The objections raised afterwards shall be deemed to be 'Waived' and not binding on my client Company and my client shall proceed further for according above loan by Mortgage of the schedule property.

Hence this notice

SCHEDULE OF THE PROPERTY

The open place area AC 0-04 GS, i.e. 484 Sq.Yds, In Sy No: 634/C, situated at Nearest to H.No. 2-34, of Narayanapoor Village of Yellareddypet mandal, Rajanna Sircilla Dist.

Bounded by:
North: Open place of Koneti Yellaiah
South: Open Place of Abedha Begum
East: 9' Wide way
West: Open Place of Thirumala JayaLaxmi

Sd/- **R. Jagadishwer Rao,** Advocate
Nizamabad. Cell No: 98480 94409.

నమస్తే తెలంగాణ CLASSIFIED

CHANGE OF NAME

★Guggilla Kishor (old Name) S/o. Guggilla Kistaiah H.No. 13-102, Dharmapuri Town & Mandal, Jagtial Dist. T.G. My Name was change to Guggilla Kishore (New Name) S/o.Guggilla Kistaiah.
NTK-0000

వాస్తు చూడబడును

★వాస్తు చూడటం, ఇంటి మోడల్ ప్లానులు తీయడం, భూమి కొలతలు తీయడం,ఆటోక్యాడ్‌లో డ్రాయింగ్ చేయడం నేర్పబడును, వాస్తు చూడబడును. సంప్ర॥ M. రాజేష్, సెల్ : 9502438614
NTK-00000

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన
నమస్తే తెలంగాణ
క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 9182 777 571
9182 777 189

ఆశలపై నీళ్లు.. మళ్లీ కన్నీళ్లు

- పైలెట్ గ్రామాల్లో పథకాలు కొందరికే
- అందరికీ ఇస్తున్నట్లు సర్కారు ప్రకటనలు
- క్షేత్రస్థాయిలో అతి తక్కువ మందికే ప్రయోజనం
- అందులోనూ అనర్హులకు చోటు.. అర్హులకు మొండిచెయ్యి
- లబోదిబోమంటున్న లబ్ధిదారులు

పేదల ఆశలపై కాంగ్రెస్ సర్కారు మళ్లీ నీళ్లు చల్లింది. సంక్షేమ పథకాల అమలులో లబ్ధిదారులకు అన్యాయం చేసింది. ఇటీవల ఇందిరమ్మ ఇండ్లు, రేషన్‌కార్డులు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా అమలు కోసం జిల్లాలో ఎంపికైన పైలట్ గ్రామాల్లో అర్హులందరికీ వర్తింపజేశామని ప్రభుత్వం చెబుతున్నా క్షేత్రస్థాయిలో మాత్రం కొందరికే పథకాలు అమలు చేసింది. అందులోనూ అనర్హులకు చోటు కల్పించి, అర్హులకు మొండిచేయి చూపిందని, ఆశ పెట్టి మోసం చేయడం సరికాదని ప్రజానీకం మండిపడుతున్నది. తమకు న్యాయం చేయాలని వేడుకుంటున్నది. ఇందుకు రుద్రంగి మండలం గైదిగుట్టతండా, కోనరావుపేట మండలం కొలనూర్ గొల్లపల్లి గ్రామాలే నిదర్శనంగా నిలుస్తున్నాయి.
– కోనరావుపేట/రుద్రంగి, జనవరి 28

మేకలను మేతకు తీసుకెళ్తున్న మామిండ్ల నాగరాజు

జాబితాలో పేరున్నా పైసలు జమ కాలె ..

నాకు గ్రామంలో 1.17 ఎకరాల భూమి ఉంది. అందులో కొద్దిగ పొలం చేస్తున్న. గొర్రెలను కూడా పెంచుతున్న. కాంగ్రెస్ సర్కారు రైతు భరోసా కింద పంటకు పెట్టుబడి ఇస్తమని చెప్పింది. అధికారులు పొలం దగ్గరికి వచ్చి సర్వే కూడా చేసిండ్రు. నాది సాగు భూమి అని రాసుకపోయిండ్రు. మా ఊళ్లే ఈ నెల 27న కొంతమందికి పైసలు పడ్డాయి. కానీ నాకు ఇప్పటివరకు పైసలు జమకాలె. నాకు న్యాయం చేయాలె.
- మామిండ్ల నాగరాజు, గొల్లపల్లి(కోనరావుపేట)

ఆత్మీయ భరోసా పడలే..

నాకు గుంట కూడా భూమి లేదు. ఇద్దరు ఆడపిల్లలు. సర్కారు బడిలో సదివిస్తున్న. ఉపాధి పనికి పోయి బతుకుతున్నం. సార్లు మా గ్రామానికి వచ్చి నాకు ఆత్మీయ భరోసా పథకం మంజూరైనట్లు చెప్పిన్రు. ఆరు నెలలకు రూ.6వేల చొప్పున ఏడాదికి రూ.12వేలు ఖాతాలో జమైతయని అన్నరు. మస్తు సంబురపడ్డ. కానీ నా అకౌంట్లో డబ్బులు పడలే. సార్లు దయచూపి పైసలు ఇచ్చేతట్టు చూడాలె. **- బోదాను రజిత, గొల్లపల్లి(కోనరావుపేట)**

మూడు సార్లు అప్లై చేసినా కార్డు రాలే

మాది పేద కుటుంబం. ఉన్న కొద్దిపాటి భూమిలో ఎవుసం చేసుకుంట బతుకుత. నాకు పెండ్లయి నాలుగేండ్లు అవు తుంది. భార్య, కొడుకు, కూతురు ఉన్నరు. అంతకు ముందు తల్లిదండ్రులతో కలిపి రేషన్ కార్డు ఉంది. సపరేట్ కార్డు కావా లని ఎన్నిసార్లు దరఖాస్తు చేసుకున్న రాలే. ప్రజా పాలనలో మళ్లీ అర్జీ పెట్టుకున్న. ఇస్తమని అన్నరు. నేనే కాదు మా ఊరోళ్లు చానా మందే చేసుకున్నరు. కానీ మొన్నటి సభలో నా పేరు రాలే. అధికా రులను అడిగితే మళ్లీ అర్జీ పెట్టుకోమన్నరు. ఎన్నిసార్లు దరఖాస్తు చేసుకోవాలి.
- విస్లవత్ గణేశ్, గైదిగుట్టతండా(రుద్రంగి)

ఇందిరమ్మ ఇల్లు ఇయ్యలే..

మాది రుద్రంగి మండలం గైదిగుట్టతండా. నేను, మా భర్త ఎవుసం చేసుకుంటూ బతుకుతున్నం. మాకు ఇద్దరు కొడుకులు. ఉన్నదాంట్లో చిన్న రేకుల ఇంట్లో ఉంటున్నాం. స్థలం ఉన్న పేదలకు ఇందిరమ్మ ఇల్లు కట్టుకోవడానికి సాయం చేస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం చెబితే ప్రజాపాలనతో దరఖాస్తు చేసుకున్న. అధికారులు మా ఇంటికి వచ్చి ఫొటో కూడా తీసుకున్నరు. కానీ ఇందిరమ్మ ఇండ్ల జాబితాలో నా పేరు లేదు. అధికారులను అడిగితే మళ్లీ అప్లై చేసుకోమన్నరు. మాసోంటి పేదలకు అన్యాయం చేయడం సరికాదు.
- భూక్య జమున, గైదిగుట్టతండా(రుద్రంగి)

'బండి' వ్యాఖ్యలు వెనక్కి తీసుకోవాలి

సిరిసిల్లరూరల్: దిష్టిబొమ్మను దహనం చేస్తున్న నాయకులు

సిరిసిల్ల టౌన్, జనవరి 28: ప్రజా యుద్ధనౌక గద్దర్‌పై కేంద్ర మంత్రి బండి సంజయ్ వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని, వెనక్కి తీసుకోవాలని మాల మహానాడు జాతీయ ఉపాధ్యక్షుడు రాగుల రాములు డిమాండ్ చేశారు. మంగళవారం సిరిసిల్ల ప్రెస్ క్లబ్‌లో విలే కరులతో మాట్లాడారు. కేంద్ర మంత్రి హోదాలో ఉన్న బండి సంజయ్ కార్పొరేట్ వ్యక్తుల మాదిరి మాట్లాడుతున్నారని ఎద్దేవా చేశారు. గద్దర్‌కు పద్మ పురస్కారం ఇవ్వాలని ఆయన కుటుంబ సభ్యులు కానీ, దళిత సంఘాల అడుగలేదన్న విషయాన్ని గుర్తుం చుకోవాలని సూచించారు. ఆయన పేరును రాష్ట్ర ప్రభుత్వం ప్రతి పాదించిందని, అవార్డు ఇవ్వడం ఇష్టముంటే ఇవ్వండి, లేదంటే వది లేయాలి కానీ ఇష్టం వచ్చినట్లు మాట్లాడడం సరికాదన్నారు. బండి సంజయ్ చేసిన వ్యాఖ్యలు వెనక్కి తీసుకోవాలని, లేదంటే 31న గద్దర్ జయంతి తరువాత రాష్ట్ర వ్యాప్తంగా నిరసనలు ఎదుర్కోవాల్సి వస్తుందన్నారు. ఆర్ఎస్ఎస్ వాదులు, బీజేపీ నేతల కారణంగానే రాష్ట్రంలో నక్సలైట్లు తయారయ్యారని చెప్పారు. ఈ సమావేశంలో నాయకులు బాలు, తదితరులున్నారు.

మండెపల్లిలో దిష్టిబొమ్మ దహనం

సిరిసిల్ల రూరల్, జనవరి 28: ప్రజా యుద్ధనౌక గద్దర్‌పై కేంద్ర మంత్రి బండి సంజయ్ చేసిన అనుచిత వ్యాఖ్యలపై మాల సంక్షేమ సంఘం నాయకులు భగ్గుమన్నారు. మంగళవారం తంగళ్లపల్లి మండలం మండెపల్లిలో సంజయ్ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఆయన చేసిన వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలని, బేషరతుగా క్షమా పణ చెప్పాలని డిమాండ్ చేశారు. లేదంటే ఆందోళనలు తీవ్రం చేస్తా మని హెచ్చరించారు. కార్యక్రమంలో మాల సంక్షేమ సంఘం అధ్య క్షులు సందీప్, ఉపాధ్యక్షులు నక్క నరేశ్, నక్క రవి, యాస మధు, కుమార్ ఉన్నారు.

ట్రాఫిక్ నియమాలు పాటించాలి

ముస్తాబాద్, జనవరి 28: రోడ్డు భద్రత వారోత్స వాల్లో భాగంగా మండల కేంద్రంలో ఆటో డ్రైవర్లకు రోడ్డు భద్రతపై జిల్లా మోటర్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ వంశీధర్ అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆటో డ్రైవర్లు లైసెన్స్, ఇన్సూ రెన్స్, ఫిట్‌నెస్ పత్రాలు కలిగి ఉండాలని, మద్యం సేవించి, సెల్‌ఫోన్ మాట్లాడుతూ వాహనం నడపవ ద్దని సూచించారు. ట్రాఫిక్ నియమాలు పాటించా లన్నారు. ఇక్కడ వెహికల్ ఇన్‌స్పెక్టర్ పృథ్వీ కానిస్టే బుల్, ప్రశాంత్, వేణు, పాల్గొన్నారు.

పోడు భూములకు పట్టాలివ్వాలి

కోనరావుపేట, జనవరి 28: మరిమడ్ల గ్రామంలో కొండ చెరువు ప్రాంతంలో సర్వే నంబర్ 13, 14లో 80 ఎకరాల పోడు భూములకు పట్టాలివ్వాలని వేము లవాడ నియోజకవర్గ సీపీఐ ఇన్‌చార్జి కడారి రాములు డిమాండ్ చేశారు. రైతులు సాగు చేస్తున్న దానిని పరి శీలన చేసి పట్టాలు ఇచ్చి, రైతుల మీద పెట్టిన అక్రమ కేసులను ఎత్తివేయాలని కోరారు. ఇక్కడ సీపీఐ నాయకులు గాజుల పోశెట్టి, కడకుంట్ల రాయనర్సు, తదితరులు ఉన్నారు.

బీసీ సంఘాన్ని పటిష్టం చేస్తాం

వేములవాడ, జనవరి 28: బీసీల ఐక్యత కోసం ఏర్పాటు చేసిన బీసీ సాధికారిత సంఘాన్ని ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో గ్రామస్థాయిలో పటిష్టం చేస్తామని ఆ సంఘం ఉమ్మడి కరీం నగర్ జిల్లా కన్వీనర్ పొలాస నరేందర్ పేర్కొన్నారు. మంగ ళవారం వేములవాడలో జరిగిన వేములవాడ పట్టణ కార్య వర్గ సమావేశానికి ముఖ్య అతిథిగా వచ్చి, మాట్లాడారు. బీసీ యువత, మహిళ సంక్షేమం, ఐక్యతతో పాటు వారి సమస్య లను పరిష్కరించేందుకు సంఘం తరపున ప్రయత్నం చేస్తు న్నట్లు చెప్పారు. సంఘాన్ని మరింత పటిష్టం చేసే క్రమంలో వేములవాడ పట్టణ మహిళ అధ్యక్షులుగా నీతూ, ప్రధాన కార్యదర్శిగా చింతలటానం తేజస్విని, జిల్లా మహిళ అధ్యక్షు లుగా గుజ్జె తార, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్‌గా పడిగేల మానస, ప్రధాన కార్యదర్శిగా మెరుగు జల, వేములవాడ పట్టణ యువత కమిటీ అధ్యక్షుడిగా గంగ శ్రీకాంత్, ప్రధాన కార్యదర్శిగా ఇన్నారపు సాగర్, జిల్లా యువత అధ్యక్షుడిగా ఆంకారపు మహేశ్, ప్రధాన కార్యదర్శిగా గుజ్జే శివరామ్‌ను నియమించినట్లు తెలిపారు. వేములవాడ పట్టణంలోని 28 వార్డులకు త్వరలోనే కమిటీలు నియమిస్తామని వెల్లడిం చారు. ఇక్కడ పట్టణ శాఖ అధ్యక్షుడు తూపుకారి సత్తయ్య, ప్రధాన కార్యదర్శి ఇల్లందుల వెంకటేష్, ఉపాధ్యక్షులు ఉయ్యాల భూమయ్య, ఏంఏ.రాహిల్,ఎండీ అబ్దుల్ పాషా, అన్నారపు సాయి కుమార్, ప్రచార కార్యదర్శి అంబటి సంతోష్, జిల్లా ఉపాధ్యక్షులు గోగికారీ సత్యం, జిల్లా అధికార ప్రతినిధి మైలారం రాము, జిల్లా కార్యనిర్వహక కార్యదర్శి నీహెచ్ రామస్వామి గౌడ్ ఉన్నారు.

ఉచిత కంటి పరీక్ష శిబిరం

వైద్య శిబిరాన్ని ప్రారంభిస్తున్న అధ్యక్షుడు శ్రీనివాస్

వేములవాడ, జనవరి 28: రేకుర్తి కంటి దవాఖాన సౌజ న్యంతో పట్టణంలోని ఆర్యవైశ్య సత్రంలో వేములవాడ పట్టణ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత కంటి పరీక్ష శిబిరాన్ని నిర్వ హించారు. 200 మంది తరలిరాగా వైద్యులు పరీక్షలు చేశా రు. ఇక్కడ లయన్స్ క్లబ్ అధ్యక్షుడు కటకం శ్రీనివాస్, జోనల్ చైర్మన్ మారం కుమార్, కటకం కిషన్, మార్కెట్ కమిటీ చైర్మ న్ రొండి రాజు, ఆర్యవైశ్య సత్రం అధ్యక్షుడు బుస్సా శ్రీని వాస్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కనికరపు రాకేశ్, తాజా మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ బింగి మహేశ్, నగుబోతు రవీం దర్, కట్కూరీ శ్రీనివాస్, వైద్యులు ఆనంద్ రెడ్డి, నాగ రమేశ్, మాజీ సెస్ చైర్మన్ అల్లాడి రమేశ్, బీఆర్ఎస్ నాయకుడు రామతీర్థపు రాజు, బాశెట్టి శ్రీనివాస్ ఉన్నారు.

'కుష్టు'పై అపోహలు దూరం చేద్దాం

- డీఎంహెచ్‌వో డా.ఎస్.రజిత

కలెక్టరేట్: మాట్లాడుతున్న డీఎంహెచ్‌వో డా.ఎస్.రజిత

కలెక్టరేట్, జనవరి 28: సమాజంలో కుష్టు వ్యాధిపై అపోహలను దూరం చేద్దామని, అవగాహన కల్పిద్దామని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా.ఎస్.రజిత పేర్కొన్నారు. మంగళవారం కలెక్ట రేట్‌లోని డీఎంహెచ్‌వో కార్యాలయంలో కుష్టు వ్యాధిపై పీహెచ్‌సీ వైద్యాధికారులు, లెప్రసీ నోడల్ సూపర్‌వైజర్లకు అవగాహన కల్పించారు. ఈ నెల 30 నుంచి వచ్చే నెల 13 వరకు గ్రామాల్లో కార్యక్రమాలు నిర్వహించి, ప్రజలను చైతన్యవంతం చేసి వారితో ప్రతిజ్ఞ చేయించాలని సూచించారు. పాఠశాలలు, రెసిడెన్షియల్ హాస్టళ్లలోనూ పిల్లలకు అవగాహన కల్పించాలన్నారు. ఇక్కడ ప్రోగ్రాం ఆఫీసర్లు డాక్టర్ సంపత్, డాక్టర్ అనిత, డాక్టర్ శివరా మకృష్ణ. ప్రైమరీ హెల్త్ సెంటర్ డాక్టర్లు, డీపీ ఎమ్‌వోలు చేపూరి శ్రీనివాస్, కూన సురేష్, దేవి సింగ్, డిప్యూటీ డెమో రాజకు మార్, హెచ్ఈ బాలయ్య పాల్గొన్నారు.

పనులు త్వరగా పూర్తి చేయాలి

వీర్నపల్లి, జనవరి 28: వీర్నపల్లిలోని అద్దె భవనంలో తాత్కాలి కంగా ఏర్పాటు చేస్తున్న పీహెచ్‌సీలో మిగిలిన పనులను సకా లంలో పూర్తి చేయాలని జిల్లా వైద్యాధికారి డాక్టర్ రజిత ఆదేశిం చారు. ఈ మేరకు మంగళవారం సెంటర్‌ను పరిశీలించారు. రోగు ల సౌకర్యార్థం అన్నిరకాల రకాల వసతులు కల్పిస్తున్నట్లు చెప్పా రు. అనంతరం కేజీబీవీలో వైద్య శిబిరాన్ని పరిశీలించారు. విద్యా ర్థినులకు పరీక్షలు చేసి మందులు పంపిణీ చేశారు. ఇక్కడ తహ సీల్దార్ మారుతిరెడ్డి, మండల వైద్యాధికారి సరియా అంజుమ్, ఎంఎల్‌హెచ్‌పీ చైతన్య, ఏఎన్ఎం సుజాత ఉన్నారు.

బిర్యానీ ఆర్డర్ చెప్పి రూ.65వేలు లూటీ

- వేములవాడలో మరో సైబర్ మోసం
- ఆన్‌లైన్ సెంటర్ నిర్వాహకుడికి కుచ్చుటోపీ

వేములవాడ రూరల్, జనవరి 28: ఈజీ మనీ లక్ష్యంగా సైబర్ నేరగాళ్లు రెచ్చిపోతున్నారు. పెరుగుతున్న సాంకేతికత పుణ్యమా అని రోజుకో తీరున మోసం చేస్తూ అందినకాడికి దోచు కుంటున్నారు. ఇన్నాళ్లూ బ్యాంక్, ఏటీఎం, క్రెడిట్ కార్డులు, వాట్సాప్ లింకులతో దోచుకున్న కేటుగాళ్లు, కొత్తగా మనీ ట్రాన్స్ ఫర్, బిర్యానీ ఆర్డర్ల పేరిట ఎత్తులు వేస్తున్నారు. ఇలాగే మంగళ వారం వేములవాడలో ఒకరికి కుచ్చుటోపీ పెట్టారు. వేములవాడ అర్బన్ మండలం అగ్రహారం గ్రామానికి చెందిన మహేశ్ గ్రామంలో ఆన్‌లైన్ సెంటర్ నిర్వహిస్తున్నాడు. మంగళవారం ఉదయం అతనికి గుర్తు తెలియని నంబర్ నుంచి ఫోన్ వచ్చింది. మీకు రోజుకు రూ.లక్ష నగదు ఇస్తామని, మాకు ట్రాన్స్‌ఫర్ చేయాలని, అందుకు అయ్యే చార్జీలు తీసుకోవాని సూచించారు. ఇదే టైంలో నంది కమాన్ వద్ద ఉండే బిర్యానీ పాయింట్ నిర్వా హకుడు సురేశ్‌కు సైబర్ నేరగాళ్లు ఫోన్ చేసి పెద్ద మొత్తంలో బిర్యానీ ఆర్డర్ ఇచ్చారు. డబ్బులు అగ్రహారం వద్ద ఆన్‌లైన్ సెంటర్ నిర్వహించే మహేశ్ ఇస్తాడని చెప్పారు. దీంతో సురేశ్ అగ్రహారం వెళ్లగా, అప్పటికే మహేశ్‌కు సైబర్‌మోసగాడు ఫోన్ చేసి, పలానా వ్యక్తి డబ్బులు తీసుకువచ్చాడని, మీరు రూ.65వేలు ట్రాన్స్‌ఫర్ చేయాలని సూచించాడు. ఈ క్రమంలో సురేశ్ సెంటర్ లోపలికి వెళ్లి మనీ అడుగగా, మహేశ్ రెండు నంబ ర్లకు రూ.65వేలు ట్రాన్స్‌ఫర్ చేశాడు. తరువాత బిర్యానీ సెంటర్ నిర్వాహకుడిని నగదు ఇవ్వండి అని అడుగగా, తానెందుకు ఇస్తా నని..? మీరు ఆర్డర్ చేసిన బిర్యానీ డబ్బుల కోసం వచ్చానని చెప్పడంతో మహేశ్ కంగుతిన్నాడు. సదరు నంబర్‌కు ఫోన్ చేయగా, స్విచ్‌ఆఫ్ రావడంతో మోసపోయానని గుర్తించి సైబర్ క్రైం పోలీసులకు ఫిర్యాదు చేశాడు.

చోరీ కేసులో నిందితుడి అరెస్ట్

ఎల్లారెడ్డిపేట, జనవరి 28: ఎల్లారెడ్డిపేటలో చోరీ కేసులో నిందితుడిని 24 గంటల్లోనే పోలీసులు పట్టుకున్నారు. ఎస్ఐ రమాకాంత్ అందించిన వివరాల ప్రకారం.. మండల కేంద్రానికి చెందిన బందారపు గంగిరెడ్డి తన ఇంటిలో ఐదున్నర తులాల బంగారు ఆభరణాలు గుర్తు తెలియన వ్యక్తి దొంగలించాడని సోమవారం ఫిర్యాదు చేశాడు. కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. రుద్రంగికి చెందిన కాసోజి విజయ్ గంగిరెడ్డి ఇంట్లో ఎనిమిదేండ్ల నుంచి అద్దెకు ఉంటూ ఓ ప్రైవేటు కంపనీలో ఉద్యోగం చేస్తున్నాడు. ఈ క్రమంలో కొత్త బస్టాండులో తనిఖీ చేస్తుండగా, అప్పుడే విజయ్ అనుమానాస్పదంగా కనిపిం చాడు. అతన్ని విచారించగా బంగారం తానే దొంగిలించినట్లు ఒప్పు కోగా అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఎస్ఐ తెలిపారు.

దరఖాస్తుల ఆహ్వానం

కలెక్టరేట్, జనవరి 28: జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థిను లకు కరాటేలో శిక్షణ ఇచ్చేందుకు ఆసక్తి గల శిక్షకుల నుంచి దరఖా స్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా యువజన క్రీడల అధికారి అజ్మీరా రాందాస్ తెలిపారు. జిల్లాలోని 139 స్కూళ్లలో ఇప్పటికే విజయ వంతంగా శిక్షణ కొనసాగుతున్నదని, అయితే అదనంగా గుర్తించిన 12 పాఠశాలల్లో అవసరమైన శిక్షకుల నియామకానికి కరాటేలో బ్లాక్ బెల్ట్ ఉండి, కనీసం రెండేళ్ల శిక్షణ అనుభవం, 35 ఏండ్లు నిండిన మహిళలు, పురుషుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తు న్నట్లు చెప్పారు. 30వ తేదీలోగా అర్జీలను జిల్లా యువజన మరియు క్రీడా శాఖ కార్యాలయం, 2వ అంతస్తు రూమ్ నంబర్ 19కి పంపాలని లేదా నేరుగా వచ్చి సమర్పించవచ్చన్నారు. ఎంపి కైన వారికి నెలకు రూ.5వేలు గౌరవ వేతనం ఇస్తామని,వివరాలకు నంబర్లలో 9440239783, 7569207411 సంప్రదించాలని మంగళవారం ఒక ప్రకటనలో కోరారు.

ప్రయాణికుల భద్రత కోసం 'అభయ్'

ఇల్లంతకుంట రూరల్, జనవరి 28: ఆటోల్లో ప్రయాణించే వారి భద్రత కోసం అభయ్ యాప్ తీసుకొచ్చినట్లు ఎస్ఐ శ్రీకాంత్‌గౌడ్ తెలిపారు. మంగళవారం మండలంలోని 80 ప్యాసింజర్ ఆటోలకు క్యూ ఆర్ కోడ్ స్టిక్కర్లను అతికించినట్లు తెలిపారు. ఆటోల్లో ప్రయా ణిస్తున్న సమయంలో ఇబ్బందికరంగా అనిపిస్తే క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయగానే డ్రైవర్, వాహనానికి సంబంధించిన వివరాలు వస్తాయని, ఫోన్ నంబర్ ఎంట్రీ చేస్తే వెంటనే సంబంధిత పోలీస్ స్టేషన్ పరిధిలోకి ఎమర్జెన్సీ కంప్లయింట్ వెళ్తుందని చెప్పారు. ఆటో డ్రైవర్లు ట్రాఫిక్ నియమాలు పాటించాలని, పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించుకోవద్దని సూచించారు.

రౌడీ షీటర్‌పై జిల్లా బహిష్కరణ

తెలంగాణ చౌక్, జనవరి 28: చట్ట వ్యతిరేకమైన కార్యకలాపాలకు పాల్పడుతూ ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తున్న జిల్లా కేంద్రంలోని సూభాష్‌నగర్‌కు చెందిన రౌడీ షీటర్ మహమ్మద్ మోయిస్‌పా షాను ఆరు నెలల పాటు జిల్లా నుంచి బహిష్కరిస్తున్నట్లు టౌన్ సీఐ కృష్ణ మంగళవారం ప్రకటనలో తెలిపారు. హత్య, హత్యాయత్నం, బెదిరింపులకు పాల్పడడం, యూట్యూబ్ చానల్ వేదికగా వ్యక్తిని విచక్షణారహితంగా కొట్టిన 11 కేసుల్లో నిందితుడిగా ఉన్నందున బహిష్కరిస్తున్నట్లు వెల్లడించారు. నిందితుడు జిల్లా ఎక్కడైనా కని పిస్తే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు.

విద్యార్థులకు అవగాహన

గంభీరావుపేట, జనవరి 28: మండల కేంద్రంలోని కేజీ టూ పీజీ ప్రాంగణం డిగ్రీ కళాశాల, కేజీబీవీ పాఠశాల విద్యార్థులకు మాన సిక వ్యాధులు, ప్రథమ చికిత్సపై సైక్రియాట్రిస్ట్ ప్రవీణ్ కుమార్ మంగళవారం అవగాహన కల్పించారు. పలు అంశాలపై వివరిం చారు. మానసికంగా తీవ్ర ఒత్తిడికి గురైతే టోల్ ఫ్రీ నంబర్ 14416 కు కాల్ చేసి సమస్యను చెప్పినట్లయితే పరిష్కారం అందిస్తార న్నారు. ఇక్కడ ప్రిన్సిపాల్స్ విజయలక్ష్మి, వసంత, సీహెచ్ఓ రమేశ్, ఏఎన్ఎం రాజేశ్వరి, ఆశ కార్యకర్తలు, వైద్య సిబ్బంది ఉన్నారు.

పోక్సో చట్టంపై..

కోనరావుపేట, జనవరి 28: మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ విద్యాలయంలో విద్యార్థులకు పోక్సో చట్టంతో పాటు గృహ హింస చట్టాలపై సభ్యి కౌన్సిలర్ అంజలి అవగాహన కల్పించారు. లైంగిక వేధింపులు, వరకట్నం కోసం పెట్టే ఇబ్బందులు, బాలికల అక్రమ రవాణా వంటి వాటిపై విద్యార్థులకు వివరించారు. ఇక్కడ ప్రిన్సి పాల్ ఇందిరా, సిబ్బంది సరిత ఉన్నారు.

ఉన్నత లక్ష్యంతో చదవాలి

తెలంగాణ చౌక్, జనవరి 28: విద్యార్థులు ఉన్నత లక్ష్యం ఏర్పాటు చేసుకొని సాధన దిశగా అడుగులు వేయాలని గోపా పట్టణాధ్యక్షుడు శ్రీనివాస్ సూచించారు. మంగళవారం పట్టణంలోని రాజీవ్‌నగర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 35 మంది పదో తరగతి విద్యార్థులకు ఉచితంగా స్టడీ మెటీరియల్ అందజేశారు. ఇక్కడ కోశాధికారి నాగరాజు, ముత్తయ్య తదితరులు ఉన్నారు.

ఎస్ఎఫ్ఐ నూతన కమిటీ

గంభీరావుపేట, జనవరి 28: స్టూడెంట్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా మండల నూతన కమిటీని మంగళవారం ఏకగ్రీవంగా ఎన్నుకు న్నారు. మండలాధ్యక్షుడిగా శివచరణ్, మండల ప్రధాన కార్యద ర్శిగా కిరణ్ తేజ, ఉపాధ్యక్షులుగా నవీన్, అరుణ్, కమిటీ సభ్యు లుగా తేజ, భానుచందర్, రాకేశ్, విజయ్, గౌతమ్, శివ, మహేశ్, మనీషా, మేఘన, అంకిత, భారతిని ఎన్నుకున్నారు. ఇక్కడ జిల్లా సహాయ కార్యదర్శి కల్యాణ్‌కుమార్ ఉన్నారు.

సురక్షితంగా ఇల్లు చేరిన గల్ఫ్ బాధితుడు

కోనరావుపేట, జనవరి 28: కొలనూర్ గ్రామానికి చెందిన వలస జీవి మెరుగు అంజి సౌదీ దేశం నుంచి సురక్షితంగా ఇంటికి చేరాడు. బతుకుదెరువు కోసం కొద్దిరోజుల క్రితం గల్ఫ్ వెళ్లిన అంజి, అక్కడ ఓ కంపెనీలో పనికి చేరాడు. అయితే కంపెనీవారు ఇబ్బందులు పెడుతుండడంతో తనను రక్షించాలని వీడియో తీసి సామాజిక మాధ్యమాల ద్వారా పోస్ట